ప్రజాఉద్యమాలతోనే నిజమైన నివాళి

రామదాసు, వెంకట సుబ్బమ్మల స్ఫూర్తిని కొనసాగించాలి

- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ములుగు జిల్లాలో విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

వీరపనేని రామదాసు, వెంకటసుబ్బమ్మ అందించిన స్ఫూర్తిని కొనసాగించాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు పిలుపునిచ్చారు. ప్రజాఉద్యమాలు నిర్మించడమే ఆ దంపతులకు ఇచ్చే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ములుగు జిల్లాలోని గోవిందరావుపేట మండలం కేంద్రంలో ఏర్పాటుచేసిన వీరపనేని రామదాసు, వెంకటసుబ్బమ్మల విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. ఎర్ర జెండాలు కట్టిన ద్విచక్ర వాహనాలతో ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ అనంతరం సభా వేదికకు చేరుకున్న రాఘవులు.. రామదాసు వెంకటసుబ్బమ్మల విగ్రహాలను ఆవిష్కరించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి నివాళ్లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. రామదాసు జీవితకాలమంతా పేదల పక్షాన నిలిచి, జిల్లాలో అనేక ప్రజాఉద్యమాలు నిర్మించిన యోధుడని కొనియాడారు. దేశ స్వాతంత్ర పోరాటంలోనూ రామదాసు క్రియాశీలకంగా వ్యవహరించాడని తెలిపారు. జీవితంలో ఎంత ఎదిగినా ప్రజాసమస్యల పరిష్కారానికి సహకరించే తత్వం అందించేలా క్రమశిక్షణతో ముందుకు సాగారని చెప్పారు. రామదాసు కుటుంబం ఇప్పటికీ అదే క్రమశిక్షణతో సమాజంలో ముందుకు సాగడం అభినందనీయన్నారు. రామదాసు స్ఫూర్తితో యువత ప్రజా ఉద్యమాల నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు తప్పవన్నారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెడితే రైతులు భూమికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. కరోనా ఉధృతి సమయంలోనూ పాలకులు ప్రజల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ఎన్నికలకు ముందు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి తదనంతరం ప్రజలను విస్మరించి మోసపూరిత పాలన సాగిస్తున్నాయని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు రామదాసు స్ఫూర్తితో ఐక్యపోరాటాలు నిర్మించాలని కాంక్షించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు పొదిలి చిట్టిబాబు, పులిగుజ్జు వెంకన్న, దావూద్, అమ్జద్, రత్నం రాజేందర్, రామస్వామి, వంక రాములు, తీగల యాదిరెడ్డి, గఫూర్ పాషా, ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, అంబాల పోషాలు, గంగదారి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

నోముల భగత్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాగార్జున సాగర్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే గా ఎన్నికైనా నోముల భగత్ గురువారం అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్ లో ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ప్రమాణ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అసెంబ్లీ రూల్స్ బుక్స్,ఐడెంటిటీ కార్డును భగత్ కు అందజేశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి,ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, హోంమంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్యేలు గ్యాదరి కిషోర్, భాస్కర్ రావు,ఎమ్మెల్సీ తేరా చిన్నపరెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నరసింహ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంసెట్ ఇంజినీరింగ్ ప్రాథమిక కీ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంసెట్-2021 ఇంజినీరింగ్ విభాగం ప్రాథమిక కీని అధికారులు విడుదల చేశారు. ఈ మేరకు ఎంసెట్ కన్వీనర్ ఎ గోవర్ధన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4,5,6 తేదీల్లో ఇంజినీరింగ్ విభాగానికి ఆన్‌లైన్‌లో రాతపరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. ప్రాథమిక కీ, ప్రశ్నాపత్రాలను https://tseamcet. nic.in వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా శనివారం సాయంత్రం 4 గంటల వరకు అభ్యంతరాలను పంపించేందుకు అవకాశముందని సూచించారు. ఇతర మార్గాల ద్వారా అభ్యంతరాలను స్వీకరించబోమని స్పష్టం చేశారు.

డిగ్రీ ప్రవేశాల సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 16 వరకు పొడిగింపు

రాష్ట్రంలో డిగ్రీ కాలేజీల్లో ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీట్లను రిజర్వు చేసుకునే గడువును ప్రభుత్వం మళ్లీ పొడిగించింది. ఈ మేరకు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) కన్వీనర్ ఆర్ లింబాద్రి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 4న దోస్త్ తొలివిడతలో 1,67,130 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించిన విషయం తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం సెల్ఫ్ రిపోర్టింగ్ చేసే గడువు గురువారంతో ముగియనుంది. ఈ గడువును ఈనెల 16 వరకు పొడిగించామని తెలిపారు. ఇప్పటి వరకు 1,27,160 మంది సెల్ఫ్ రిపోర్టింగ్ ద్వారా సీట్లను రిజర్వు చేసుకున్నారని వివరించారు. రెండో విడతలో 18,256 మంది విద్యార్థులు కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతికి వినతి

(మొదటిపేజీ తరువాయి)

రువ్వింది. ప్రస్తుత ప్రభుత్వం పార్లమెంటరీ జవాబుదారీతనంపై నమ్మకం లేదని, పెగాసస్‌పై చర్చ నుండి పారిపోతోందని, ఇది ప్రతిష్టంభనకు దారితీసిందని స్పష్టమైంది. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిజాయితీగా పాల్గొనమని పదేపదే అభ్యర్థిస్తున్నాయి. ప్రతిష్టంభనను విచ్ఛిన్నం చేయడానికి ప్రతిపక్ష పార్టీలతో చర్చించాల్సింది. కానీ ప్రభుత్వం అహంకారపూరితంగా నిర్లక్ష్యంగా ఉంది. ప్రతిష్టంభనకు పూర్తిగా బాధ్యత ప్రభుత్వమే వహించాలి" అని పేర్కొన్నాయి. ఉపరాష్ట్రపతిని కలిసిన వారిలో మల్లికార్జున ఖర్గే, ఆనంద్ శర్మ, జైరాం రమేష్ (కాంగ్రెస్), శరద్ యాదవ్ (ఎన్‌సీపీ), రాంగోపాల్ యాదవ్ (ఎస్‌పీ), తిరుచ్చి శివ (డీఎంకే), సంజయ్ రౌత్ (శివసేన), ఎలమారం కరీం (సీపీఐ(ఎం)), బినయ్ విశ్వం (సీపీఐ), మనోజ్ కుమార్ ఝా (ఆర్‌జేడీ), అబ్దుల్ వాహిద్ (ఐయూఎంఎల్), శ్రేయమ్స్ కుమార్ (ఎల్‌జేడీ) తదితర నేతలు భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ రాజ్యసభలో జరిగిన ఘటనను వివరించామని, చర్చ లేకుండానే చాలా బిల్లులను ప్రభుత్వం ఆమోదించుకుందని తెలిపారు.

ప్రతిపక్షాలు క్షమాపణలు చెప్పాలి

- వారిపై చర్యలు తీసుకోవాలి:

ఉపరాష్ట్రపతితో కేంద్ర మంత్రులు భేటీ

న్యూఢిల్లీ : ప్రతిపక్షాలు క్షమాపణలు చెప్పాలని కేంద్ర మంత్రులు డిమాండ్ చేశారు. బయటి వ్యక్తులు ఎవరూ పార్లమెంట్‌లో అడుగుపెట్టలేదనీ, ప్రతిపక్షాలు కావాలనే డ్రామాలు ఆడుతున్నాయని తెలిపారు. గురువారం రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతిని కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషి, భూపేంద్ర యాదవ్, ముక్తార్ అబ్బాస్ నఖ్వీ, ధర్మేంద్ర ప్రధాన్, అనురాగ్ ఠాకూర్, అర్జున్ రామ్ మేగ్వాల్, వి. మురళీధరన్ కలిశారు. రాజ్యసభలో జరిగిన ఘటనపై వివరించారు. కమిటీ వేసి, ప్రతిపక్ష సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రులు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఎదురుదాడికి దిగారు. ప్రతిపక్షాలు చేసిన రచ్చకు క్షమాపణలు చెప్పిందుకు ముందుకు రావటం లేదని, వారు చేసిన రచ్చ పట్ల వారే గర్వ పడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ గందరగోళానికి ప్రతిపక్షాలు క్షమాపణ చెప్పాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. "వారికి బాధ్యత ఉంటే వారు దేశానికి క్షమాపణ చెప్పాలి. కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మేము చైర్మెన్‌ను కోరాం. ఇది పునరావృతం కాకూడదు. రాజస్థాన్‌లో 13 బిల్లులు ఒక గంటలో ఆమోదించారు. ఇప్పుడు మేం వారి మాట వినడానికి సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ "ప్రతిపక్షం మొసలి కన్నీళ్లు కారుస్తున్నది. సడక్ నుంచి సంసద్ వరకు (వీధి నుంచి పార్లమెంట్ వరకు) అరాచకత్వం వ్యాపించింది. వారు మొసలి కన్నీరు కార్చే బదులు దేశాన్ని క్షమాపణ కోరాలి" అని విమర్శించారు. "సభలో ప్రతిపక్షాల తీరు సమావేశాలకు భంగం కలిగించే విధంగా ఉన్నది. చైర్మెన్ గౌరవానికి ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించారు. ఇంత చేసింది కాక మహిళా ఎంపీలపై బయటి వ్యక్తులెవరో దాడి చేశారని ఆరోపిస్తున్నారు. 12 మంది మహిళా మార్షల్స్, 18 మంది పురుష మార్షల్స్ మాత్రమే సభలో ఉన్నారు. బయటి వ్యక్తులెవరికీ పార్లమెట్‌లోకి అనుమతి ఉండదు. బయటి వ్యక్తులెవరూ పార్లమెంట్‌లోకి రాలేదు. నిజానికి ఇద్దరు మహిళా మార్షల్స్‌పై కాంగ్రెస్ ఎంపిలే దాడికి పాల్పడ్డారు. మార్షల్స్ మెడలు పట్టుకుని తోశారు. నిజానికి ఇది సిగ్గుపడాల్సిన ఘటన" అని అనురాగ్ ఠాకూర్ అన్నారు. రాజ్యసభలో ఘటన చోటు చేసుకున్నప్పుడు 42 మంది మార్షల్స్ ఉన్నారని ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ అధికారిక ప్రకటనలో తెలిపారు.

ప్రజాస్వామ్యం ఖూనీ...

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం పెగాసస్ గురించి చర్చించడానికి నిరాకరించింది. మేం రైతుల సమస్యలు, ధరల పెరుగుదల లేవనెత్తాం. పార్లమెంటులో ఏ అంశాన్ని అనుమతించలేదు. ఇది దేశ ప్రజాస్వామ్యాన్ని హత్య చేయడంలో భాగమే' అని రాహుల్ గాంధీ అన్నారు.

మార్షల్స్ యూనిఫాంలో బయట వ్యక్తులు

శివసేన పక్షనేత సంజయ్ రౌత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలను అనుమతించలేదనీ, అందువల్ల పార్లమెంటు సమావేశాలు జరగలేదని అన్నారు. 'తమ అభిప్రాయాలను పార్లమెంటులో వెల్లడించేందుకు ప్రతిపక్షాలకు అవకాశంరాలేదు. మహిళా ప్రజాప్రతినిధులకు వ్యతిరేకంగా జరిగిన సంఘటన ప్రజాస్వామ్యానికి విరుద్ధం. మేము పాకిస్తాన్ సరిహద్దు వద్ద నిలబడినట్టు అనిపించింది' అని విమర్శించారు. బయటి వ్యక్తులు మార్షల్స్ యూనిఫారం ధరించి మహిళలను కొట్టడానికి వచ్చారని దుయ్యబట్టారు.

నియంతృత్వ ప్రభుత్వంపై ఐక్య పోరు

రాజ్యసభలో డీఎంకే పక్షనేత తిరుచ్చి శివ మాట్లాడుతూ.. 20 ఏండ్లకుపైబడిన నా పార్లమెంటు అనుభవంలో రాజ్యసభలో జరిగిన ఘటన ఎన్నడూ చూడలేదన్నారు. ప్రతిపక్షం ముఖ్యమైన అంశాలను లేవనెత్తేందుకు ప్రయత్నించిందనీ, కానీ ప్రభుత్వం ఒక్క అంశంలోనూ అంగీకరించలేదని విమర్శించారు. 'బుధవారం రాజ్యసభలో జనరల్ ఇన్సురెన్సు సవరణ బిల్లు చర్చకు వచ్చింది. ఇది చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ప్రభుత్వ ఇన్సురెన్సు కంపెనీలను ప్రయివేటీకరణ చేసే బిల్లు. దీనికి వ్యతిరేకంగా లక్షలాది మంది ఉద్యోగులు ఉద్యమిస్తున్నారు. ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. ఈ బిల్లు కోట్లాది పాలసీదారులపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. కనుక దీన్ని సెలక్ట్ కమిటీకి పంపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీన్ని ప్రభుత్వం అంగీకరించలేదు. అన్ని బిల్లులను ఆమోదించుకున్న రీతిలోనే ఈ బిల్లును కూడా బలవంతంగా ఆమోదించుకున్నది. దీనిపై ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేశారు. ఇద్దరు మహిళ ఎంపీలు దాడికి గురయ్యారు. రాజ్యసభ టీవీ ప్రసారం కూడా నిలిపివేశారు. ఈ నియంతృత్వ ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని ప్రతిపక్షాలు ఐక్యంగా ఉద్యమిస్తున్నాయి. పార్లమెంట్ సజావుగా జరగకపోవడానికి అధికార పార్టీనే కారణం" అని విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి

రాజ్యసభలో జరిగిన ఘటన ప్రజాస్వామ్యంపై దాడి అని ఎన్‌సీపీ అధినేత శరద్ పవార్ విమర్శించారు. "నా 55 ఏండ్ల పార్లమెంటరీ అనుభవంలో రాజ్యసభలో మహిళా ఎంపీలపై దాడి చేసిన విధానాన్ని నేను చూడలేదు. బయట నుంచి 40 మంది కంటే ఎక్కువ మంది పురుషులు, మహిళలను సభలోకి తీసుకువచ్చారు. ఇది బాధాకరం. ఇది ప్రజాస్వామ్యంపై దాడి" అని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ ఛాయా వర్మ మాట్లాడుతూ "రాజ్యసభలో నిన్న జరిగిన సంఘటనలో మా ఎంపీ ఒకరు గాయపడ్డాడు. పియూష్ గోయల్‌ని అడగండి, చాలా మంది మార్షల్స్‌ను సభలో మోహరించడం ఏమిటి? నేను ఎందుకు క్షమాపణ చెప్పాలి" అని అన్నారు.

కాప్ పంచాయతీల వివరాలు ఇవ్వండి

- రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పరువు హత్యలు ఏడు జరగటం, 50కిపైగా కాప్ పంచాయతీలు జరగటం పట్ల హైకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఈ తరహాలో కేసులు ఉన్నాయంటే సాదాసీదా విషయం కాదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వం కఠినంగా స్పందించాలని చెప్పింది. లేకపోతే తామే ఆదేశాలు జారీ చేస్తామని హెచ్చరించింది. రాష్ట్రంలో 50 కాప్ పంచాయతీలు జరిగాయనీ, ఎఫ్ఐఆర్ నమోదు చేశామని చెప్పినా సర్కార్ అవి ఏ దశలో ఉన్నాయో వివరాలు ఇవ్వకపోవడాన్ని బట్టి చిత్తశుద్ధి తెలుస్తోందని పేర్కొంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. పరువు హత్యలను అంతం చేసేందుకు సుప్రీంకోర్టు శక్తివాహిని కేసులో జారీ చేసిన మార్గదర్శకాల అమలు గురించి డీజీపీ మళ్లీ కౌంటర్ దాఖలు చేయాలని చెప్పింది. 2018 మే 2న ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే సరిపోదనీ, దాని అమలు తీరును వివరించాలని కోరింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిమాకోహ్లీ, న్యాయమూర్తి జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డిలతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలిచ్చింది. పరువు హత్యల నివారణకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలయ్యేలా ఆదేశాలివ్వాలని నగరానికి చెందిన సాంబశివరావు వేసిన పిల్ విచారణను సెప్టెంబర్29కి వాయిదా వేసింది.

రెవెన్యూ ట్రిబ్యునల్స్ తీర్పులపై హైకోర్టు మండిపాటు

ఎమ్మార్వో, ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ల దగ్గర ఉన్న 16 వేల భూవివాదాల కేసుల్ని కలెక్టర్ల ఆధ్వర్యంలో విచారించే రెవెన్యూ ట్రిబ్యునల్స్ తీరును హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. భూవివాదాల కేసుల్లో కక్షిదారులకు తమ వాదనలు చెప్పుకునే ఆవకాశాం ఇవ్వకుండా తమ వద్ద ఉన్న రికార్డుల ఆధారంగా ట్రిబ్యునల్స్ తీర్పు చెప్పడం రాజ్యాంగం కల్పించిన సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకమని స్పష్టం చేసింది. స్పెషల్ ట్రిబ్యునల్స్ ఇచ్చే ఉత్తర్వులను తప్పుపడుతూ హైకోర్టులో దాఖలైన పలు కేసుల్ని హైకోర్టు న్యాయమూర్తి నవీన్‌రావు విచారించారు. రెవెన్యూ కేసుల్లో వాద ప్రతివాదులకు సహేతుకమైన అవకాశాలు ఇవ్వకపోవడం, కక్షిదారుడు వ్యక్తిగత విచారణకు అనుమతి ఇవ్వకపోవడమనేది సహజ న్యాయసూత్రాలకు వ్యతిరేకమవుతాయని చెప్పింది. హైకోర్టు ఉత్తర్వుల తర్వాత స్పెషల్ ట్రిబ్యునల్స్ తన తీరు మార్చు చేసుకోలేదని తప్పుపట్టింది. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే కోర్టు ధిక్కరణ చర్యలు తప్పవని హెచ్చరించింది. పాత ఉత్తర్వులలో ఒక్క పదాన్ని మార్చకుండా, కేసులను తిరిగి తెరిచి, అవే ఆదేశాలను జారీ చేసిందనీ, ఒక తీర్పునే మరో కేసులో యథాతథంగా తీర్పు ఎలా చెబుతారని ఆదిలాబాద్ కలెక్టర్‌ను ప్రశ్నించింది. ఈ చర్యల వల్ల ప్రజల డబ్బు వృధా అవ్వడమే కాకుండా కోర్టులపై పనిభారం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఒక కలెక్టర్ తన వద్ద ఉన్న అన్ని కేసుల్ని పరిష్కరించారని తెలుసుకుని ఆశ్చర్యాన్ని ప్రకటించింది. నిజామాబాద్, ఆదిలాబాద్ కలెక్టర్లపై కోర్టు ధిక్కార చర్యలు ఎందుకు తీసుకోరాదో చెప్పాలని పేర్కొంటూ నోటీసులు ఇచ్చింది.

సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుపై ఉత్తర్వులు జారీ

సింగరేణి ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచుతూ యాజమాన్యం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆ సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ అధ్యక్షతన ఇటీవల జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో పదవీ విరమణ వయస్సును 61 ఏండ్లకు పెంచుతూ ఆమోదం తెలిపిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సంబంధిత విధి విధానాలతో కూడిన ఉత్తర్వులను సింగరేణి డైరెక్టర్ (పర్సనల్) ఎన్.బలరాం విడుదల చేశారు.

GOLDEN CARPETS LTD

(CIN No.U17220TG1993PLC016672)

Regd. Off : # 8-2-596/5/B/1/A, Road No.10, Banjara Hills, Hyderabad - 500034, goldencarpetsltd@gmail.com

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE ,2021

(Rs. In Lacs)

PARTICULARS	3 months Ended 30.06.2021 Unaudited	3 months Ended 31.03.2021 Audited	3 months Ended 30.06.2020 Unaudited	Year Ended 31.03.2021 Audited
Total income from operations (net)	3.86	46.12	8.36	98.00
Net Profit / (Loss) from ordinary activities after tax	(11.83)	14.01	(9.51)	0.99
Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	(11.83)	14.01	(9.51)	0.99
Equity Share Capital	649.02	649.02	649.02	649.02
Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	0	0	0	0
Earnings Per Share (before extraordinary items) (of ` ___/- each)				
Basic :	(0.18)	0.22	(0.15)	0.02
Diluted:	(0.18)	0.22	(0.15)	0.02
Earnings Per Share (after extraordinary items) (of ` ___/- each)				
Basic :	(0.18)	0.22	(0.15)	0.02
Diluted :	(0.18)	0.22	(0.15)	0.02

Note: The above is an extract of the detailed format of Quarterly Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Financial Results are available on the Stock Exchange websites. (http://www.bseindia.com/corporates/ann.aspx?scrip=531928).

for Golden Carpets Ltd.
Sd/-
Sri Krishna Naik
Managing Director

Date : 12th August, 2021
Place : Hyderabad

సమాజ హితం కోసమే 'రైతన్న'

- మట్టికి మనిషికి ఉన్న బంధాన్ని అవిష్కరించిన సినిమా: మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- కేంద్ర వ్యవసాయ చట్టాలు వరాలు కాదు..శాపాలు: ఆర్.నారాయణ మూర్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమాజ హితం కోసమే 'రైతన్న' సినిమా తీశారనీ , దాన్ని అందరూ చూసి ఆదరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజ హితం కోసం అనేక మాధ్యమాల ద్వారా పలువురు కృషి చేస్తుంటారనీ, ప్రజల పక్షపాతి, రైతుల మేలును కోరుకునే ఆర్.నారాయణ మూర్తి సినిమా మాధ్యమాల ద్వారా ఎన్నో కష్ట నష్టాలకోర్చి రైతుల కష్టాలను తెరమీది కెక్కించారని చెప్పారు. ఈ సినిమాలో మట్టికీ, మనిషికి ఉన్న సంబంధాన్ని అద్భుతంగా అవిష్కరించాన్నారు. అందుకే ఈ సినిమాను అందరూ చూడాలని కోరారు. ప్రజల హితాన్ని కోరే సినిమాలు అరుదుగా వస్తుంటాయని గుర్తుచేశారు. వ్యాపార విలువలే ప్రధానంగా ఉన్న నేటి పరిస్థితుల్లో ప్రజల కోసం, రైతుల హితాన్ని కాంక్షిస్తూ వస్తున్న ప్రభోదాత్మక సినిమా రైతన్న అని వివరించారు. ప్రజా ప్రయోజనం కోసం ఏ రంగంలో కృషి జరిగినా స్వాగతించాలన్నారు. ఒక శ్యాంబెనగల్, మృణాల్‌సేన్ మాదిరిగా నారాయణ మూర్తి సినిమాలున్నాయని అభినందించారు. ప్రభుత్వ నిర్ణయాలు తమకు వ్యతిరేకంగా ఉన్నాయని ప్రజలు భావిస్తే..వారే విపక్షపాత్ర పోషిస్తారని వివరించారు. హేతుబద్ధతతో కూడిన విమర్శలను సమాజంలో అందరూ స్వాగతించాల్సిందేననీ, కాకపోతే..ప్రస్తుత రాజకీయాల్లో కువిమర్శలు, తిట్లు, సంస్కారహీనత, రెచ్చగొట్టడం విమర్శలుగా మారడం దురదృష్టకరమన్నారు. హీరో ఆర్.నారాయణ మూర్తిమాట్లాడుతూ రైతుబంధు దేశానికే ఆదర్శమన్నారు.గత 36ఏండ్లుగా అనేక సమస్యలమీద కవులు, కళాకారులు, మీడియా స్పందించనట్టుగానే సినిమా మాధ్యమం ద్వారా తాను స్పందిస్తున్నాని చెప్పారు. అర్ధరాత్రి స్వాతంత్ర్యం నుంచి అన్నదాత సుఖీభవ వరకు 36 సినిమాలు తీశానన్నారు. ఈ నెల 14న రైతన్న విడుదలవుతుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన వ్యవసాయ చట్టాలు, కరెంటు సవరణ బిల్లు రైతులకు వరాలు కావనీ, అవి శాపాలని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా ఎనిమిది నెలలుగా రైతులు ఆందోళన చేస్తున్నారని గుర్తుచేశారు. స్వామినాథన్ కమిటీ సిఫారుసులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం తెస్తున్న వ్యవసాయ చట్టాలు భారతదేశంలాంటి వర్ధమాన దేశాలకు మంచిదికాదని గుర్తుచేశారు.

COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED

CIN: L70102AP1991PLC012714

Regd. Office: 'Amrutha Castle', 5-9-16, Saifabad, Opp: Secretariat, Hyderabad – 500063"
Tel: 040-66848888, Fax: 040-66360609 E-mail: contact@countryclubmail.com,
Website: www.countryclubindia.net

30 జూన్, 2021తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి అడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం అక్షరాలు)

వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
	ముగిసిన త్రైమాసికానికి		ముగిసిన సం॥నికి	ముగిసిన సంవత్సరానికి		
	30-06-2021	30-06-2020	31-03-2021	30-06-2021	30-06-2020	31-03-2021
(ఎ) నికర అమ్మకాలు/ ఆపరేషన్ల నుండి ఆదాయం	917.42	373.22	5,229.87	939.48	383.60	5,337.54
వడ్డీ & మినహాయింపు ఐటంలకు ముందు లాభం	(328.05)	(451.02)	(1,187.89)	(395.20)	(500.68)	(1,864.46)
పన్నుకు ముందు సాధారణ కార్యక్రమాల నుండి లాభం(+)/ నష్టం(-)	(808.91)	(1,151.78)	(3,822.78)	(876.06)	(1,201.44)	(4,527.35)
పన్ను తరువాత సాధారణ కార్యక్రమాల నుండి నికర లాభం(+)/ నష్టం(-)	(881.39)	(1,247.79)	(4,146.03)	(954.73)	(1,346.37)	(4,879.78)
చెల్లించిన ఈక్విటి వాటా మూలధనం -వాటా ఒక్కింటికి ముఖ విలువ రూ.2/- చొప్పున	3,269.30	3,269.30	3,269.30	3,269.30	3,269.30	3,269.30
వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్)						
ఎ) కాలవ్యవధి కొరకు, సంవత్సరం నుండి తేది కొరకు మరియు గత సంవత్సరం కొరకు అసాధారణ ఐటంలకు ముందు						
బేసిక్:	(0.54)	(0.76)	(2.54)	(0.58)	(0.82)	(2.99)
డైల్యూటెడ్:	(0.54)	(0.76)	(2.54)	(0.58)	(0.82)	(2.99)

గమనిక:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో సమర్పించిన ముగిసిన త్రైమాసికం/ వార్షికం స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం పై విధంగా ఉన్నాయి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com & nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.countryclubindia.net) ల పై అందుబాటులో ఉంటాయి.

For COUNTRY CLUB HOSPITALITY & HOLIDAYS LIMITED
సం/-
వై. సిద్ధార్థ్ రెడ్డి
వైస్ చైర్మన్, జెఎండి & సిఇఓ
DIN: 00815456

ప్రదేశం: హైదరాబాద్
తేది: 12-08-2021